1956
అక్టోబర్, 31

## రాజా బహదూర్ మోతీలాల్ పూనా మిల్స్

## వర్సెస్

## తుకారాం పిరాజీ మసాలే

## (భాగవతి, వేంకటరామ అయ్యర్, ఎస్.కె.దాస్ మరియు గోవింద మీనన్ న్యాయమూర్తులు)

పారిశ్రామిక వివాదాలు – సమ్మె – ప్రస్తుత పని విధానాలలో మార్పు – న్యాయవిరుద్ధమైన మార్పును వ్యతిరేకించిన కార్మికులు సమ్మెను ప్రారంభించుట – సమ్మె అన్యాయమా – బాంబే పారిశ్రామిక సంబంధాల చట్టము, 1946 [Bom.XI/1947), సెక్షన్ 97(1)(c).

సెక్షన్ 97(1)(c) బాంబే పారిశ్రామిక సంబంధాల చట్టము, 1946 – దీని ప్రకారము – యజమాని స్థాయి సంఘ ఉత్తరువులను, వాని నియమాలను సరియైన రీతిలో అమలుపరుచలేదని, మరియు అన్యాయంగా వాటిని మార్చారన్న కారణంచేత సమ్మె ప్రారంభించి కొనసాగించుట చట్ట విరుద్ధము;

అప్పీలుదారు – నిర్వాహకులు పస్తుత పని విధానములో మార్పు తేవాలనే ఉద్దేశ్యముతో, కొంతమంది కార్మికులకు ఎవరైతే స్వచ్ఛందంగా పనిచేయుటకు యిష్టపడుతారో వారితో ఒక్కొక్క కార్మికునికి నాలుగు మగ్గాలను కేటాయిస్తూ రెండు నెలలు పని (నేత) చేయాలని కోరుతూ, ఒక ప్రయోగాన్ని ప్రారంభించింది. దీనికి మిగతా కార్మికులు అభ్యంతరపెట్టినారు మరియు పాలకవర్గము నిర్ణీత పద్ధతి పాటించకుండా, ఈ అన్యాయమైన పద్ధతిని ప్రవేశ పెట్టిందని, ఇది చట్ట ప్రకారం జరగలేదు, వారు సమ్మె ప్రారంభించినారు. ఇప్పుడు లేవనెత్తిన ప్రశ్న ఏమంటే – ఇట్టి సమ్మె అన్యాయమైనదా.

తీర్పు

కార్మికులు, అప్పీలెంటు యొక్క మార్పు కానీ ప్రయోగము కానీ అన్యాయమైనదన్న ఒక్క కారణంగా సమ్మె ప్రారంభించారు. అందువల్ల వారి ఈ చర్య సెక్షన్ 97(1)(c) లో చెప్పబడిన నిర్దిష్టమైన నియమాలను ఆకర్షిస్తుంది, కాబట్టి ఈ సమ్మె అన్యాయమే.

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి: సివిల్ అప్పీలు నెం.323/1955

పత్యేక సివిల్ పిటిషన్ నెం.199/1953 లో 2-7-1953 బొంబాయి హైకోర్టు తేదీ నాడు వెలువరించిన తీర్పును సవాలు చేస్తూ ఈ అప్పీలు నివేదించబడింది.

అప్పీలెంటు తరపున: ఆర్.జె.కోలా మరియు ఎ.సి.దవే

2వ ప్రతివాది తరపున: హెచ్.ఆర్.గోఖలే, కె.ఆర్.చౌదరి మరియు ఎం.ఆర్.రంగస్వామి

న్యాయస్థానము యొక్క తీర్పు 31-10-1956 నాడు న్యాయమూర్తి గోవింద మీనన్ చే ప్రకటింపబడింది.

జులై 20 , 1954 నాడు బొంబాయి హైకోర్టు , ఆ కోర్టు ప్రత్యేక సివిల్ అప్లికేషన్ నెం.159/1953 లో జులై 2 , 1953 నాడు వెలువరించిన తీర్పునందు ఒక యదార్ధ ప్రాధాన్యతగల ప్రశ్న యిమిడి ఉన్నదని , కాబట్టి అట్టి సుప్రీం కోర్టునందు అప్పీలు చేయుటకు అర్హమైనదని , రాజ్యాంగమునందలి ఆర్టికల్ 133(1)( c) ప్రకారము 20-07-1954 నాడు ధ్రువపత్రము జారీ చేసినందువలన, అట్టి ధ్రువపత్రమును అనుసరించి , ఆ అప్పీలు ఈ కోర్టుముందర నివేదించబడింది. ఈ కోర్టునందు సెర్షియోరరి రిట్ ను జారీ చేయమని కోరుతూ దాఖలు చేసిన పరిస్థితులను , సంక్షిప్తంగా – ఇచట విశదీకరించుట, దీనియందు పేర్కొనబడిన ప్రశ్నలను సరియైన రీతిలో అంచనా కట్టుటకు అవసరమయినందువల్ల, ఈ క్రింద చెప్పబడినవి.

అప్పీలుదారు (ఇకముందు 'మిల్లు'గా పిలువబడుతాడు) ఒక లిమిటెడ్ కంపెనీ ఇది పూనా యందున్న ఒక దూదిని వడికి మగ్గముల ద్వారా వస్త్రములను తయారుచేయు పరిశ్రమ. దీనియందు పెద్ద సంఖ్యలో కార్మికులు , ఉద్యోగస్తులుగా భర్తీ చేయబడి , ఒక సమాఖ్యను కలిగి ఉన్నారు. మొదటి ప్రతివాది మిల్లులో పనిచేసే ఒక కార్మికుడు. పూనా గిర్నీ కమగర్ సమాఖ్య రెండవ ప్రతివాది. దీనియందు మొదటి ప్రతివాది సభ్యుడు , ప్రతివాదులు మూడునుండి అయిదువరకు వారిని , మొదట లాంఛన ప్రాయంగా కక్షిదారులుగా చేర్చినప్పటికి , విచారణ సమయమునందు వారు ప్రమేయము లేని వారిగా గుర్తించి దావానుండి తొలగించబడ్డారు.

అప్పీలుదారు , ఒక్కొక్క నేతగానికి రెండు మగ్గాల చొప్పున మొత్తం 580 మగ్గాలను నడుపుతున్నది. పరిస్థితులు ఈవిధంగా ఉన్నప్పుడూ 29-08-1951 నాడు పాలకవర్గము , ఒక ప్రయత్నంగా 1-9-1951 ఒక్కొక్క నేతగానికి నాలుగు మగ్గాలను కేటాయిస్తూ, 16 మగ్గాలపై పనిని ప్రయోగాత్మకంగా రెండు నెలల వరకు కొనసాగించాలన్న ఆలోచనలో ఉన్నదని , ఒక నోటీసు జారీ చేసింది. ఈ సమయం ముగించేలోపు. ఒక వేళ ఈ పథకము విజయవంతమైనట్లయితే, చట్ట ప్రకారం,

పాలక వర్గము ఈ మార్పును ప్రవేశపెట్టాలని యోచిస్తున్నదని ఒక నోటీసు ద్వారా తెలియచేస్తుందని తెలిపినారు. నిజానికి పైన తెలిపిన ప్రయోగం విజయంతమైతే వాస్తవాలని పరిశ్రమయందు కార్యసాధకుల దక్షత వాస్తవంగా పెంచాలని మరియు పరిశ్రమకు లాభాలకొరకు పునర్వ్యవస్థీకరించాలన్నది ఈ నోటీసుయొక్క లక్ష్యము. ఈ నోటీసుయొక్క ఫలితంగా , సంఘముయొక్క కార్యదర్శి, బొంబాయి పారిశ్రా మిక సంబంధాల చట్ట ప్రకారము, పాలకవర్గము చట్ట ప్రకారము మొదట నోటీసు యివ్వకుండా , ప్రస్తుత పద్ధతియందు ఎలాంటి మార్పును చట్ట ప్రకారము ప్రవేశపెట్టజాలదనియు మార్పును గురించి సంఘముయొక్క ప్రతినిధులకు మరియు కార్మికులకు నిర్ణీత రూపములో నోటీసు యివ్వకుండా మరియు చట్ట ప్రకారము అనుసరించవలసిన పద్ధతులను అనుసరించకుండా మార్పులను చేయజాలదని యింకా పాలకవర్గానికి ఏమని తెలిపినారంటే వారు చట్ట వ్యతిరేకంగా , ఈ మార్పును చేయడానికి నిశ్చయించుకొనినట్లయితే వారు న్యాయస్థానాన్ని సంప్రదిస్తామని తెలిపినారు. ఇదే కాకుండా వారు యీ నోటీసునందు ఈ నూతన పథకము తమయొక్క వేతనాలపై ప్రభావము చూపుతుందని తాము తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటామని ; ఏదైనా జరగరానిది జరిగినట్లయితే పాలకవర్గమే బాధ్యత వహించాల్సి వుంటుందని మరియు అట్టి పరిస్థితులలో సమాఖ్య కార్మికులను నియంత్రించజాలదని ఈ నోటీసులో తెలియచేసినారు.

ఈ ప్రయోగానికి అనుగుణంగా పనిచేయడానికి నలుగురు కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి , 6-9-1951 నుండి 16 మగ్గాలపై పనిచేయడం ప్రారంభించారు. దీనికి మిగతా కార్మికులందరూ వ్యతిరేకించి ప్రయోగాత్మకంగా పని చేయుచున్న కార్మికులను నిరోధించినారు. అప్పటికి పాలక వర్గము ఈ నోటీసును ఉపసంహరించుకోకుండా ఈ నలుగురు తప్ప మిగతా ఎవరిని ఈ ప్రయోగంలో పాలుపంచుకొనుటకు అనుమతించలేదు. రెండవ బదిలీ కార్మికులు పని చేయుటకు నిరాకరించినందున మిల్లు 6 నుండి 26 సెప్టెంబరు, 1951 వరకు పూర్తి సమ్మెలో ఉంది.

సెప్టెంబరు , 10 , 1951 నాడు అప్పీలుదారు , నేతగాళ్ళు 6-9-1951 నుండి రెండు షిఫ్టులయందు సమ్మెకు ఉపక్రమించినారని , ఈ దరఖాస్తు ఇచ్చు తేదీ 6-9-1951 నుండి సమ్మె చేయుచున్నారని, ఇది చట్ట నియమాలను ఉల్లంఘించినందువల్ల , చట్ట ప్రకారము , చట్ట వ్యతిరేక చర్య అని ప్రకటించమని సెక్షన్లు 78 మరియు 97 బొంబాయి పారిశ్రామిక బంధాల చట్టము , 1946 (Bom.XI/1947) ప్రకారము అభ్యర్థించినారు. మిల్ మజ్దూరు సభయొక్క ఉపాధ్యక్షుడు పైన ఉదహరించిన ఫిర్యాదుకు ఈ క్రింది విధంగా సమాధానము నివేదించారు. కార్మికులు బొంబాయి

పారిశ్రామిక సంబంధాల చట్ట నియమాలకు విరుద్ధంగా సమ్మె చేయలేదనియు ; నేతగాళ్ళు పనిచేయుటకు ఎప్పుడు నిరాకరించలేదని , కానీ చట్ట వ్యతిరేకంగా వాళ్ళచే నిర్బంధంగా పని చేయించటాన్ని మాత్రమే నిరాకరించినారని , వారు ఒక నేతగానికి రెండు మగ్గాలు మాత్రమే వొప్పందనీయమని మరియు ప్రయోగ ప్రయత్నాన్ని మాత్రమే నిరాకరించారని , ఆయన 16-9-1951 నాటి జవాబు ద్వారా నివేదించినారు. పైన ఉదహరించిన వ్రాతపూర్వక నివేదనను చేసిన మూడు రోజులలోనే, యిద్దరు కార్మికులు బొంబాయి పారిశ్రామిక సంబంధాల చట్టము నందలి సెక్షన్ 78 మరియు 98 ప్రకారము యాజమాన్యానికి వ్యతిరేకముగా పారిశ్రామిక న్యాయస్థానమునందు యజమాన్యము తాత్కాలికముగా పరిశ్రమను మూసివేసినట్టి చర్య , చట్ట నియమాలను ఉల్లంఘిస్తున్నదని కాబట్టి యాజమాన్యమును అట్టి చర్యను ఉపసంహరించవలసినదిగా ఆదేశాలను జారీ చేయమని ప్రార్ధించినారు. పాలక వర్గము తాము తాత్కాలికముగా పరిశ్రమను మూసివేయుట బొంబాయి పారిశ్రామిక సంబంధాల చట్టానికి ఉల్లంఘన కాలేదనియు మరియు ఫిర్యాదు నందు చేయబడిన ఆరోపణలు చట్ట వ్యతిరేకమయినవని నివేదించుతూ ఆ ఫిర్యాదుకు జవాబు దాఖలు చేసినారు.

పారిశ్రామిక న్యాయస్థానము బొంబాయి , పై రెండు ఫిర్యాదులను కలిసి విచారించి , 26-9-1951 నాడు , పాలకవర్గము ఏ పనిని తప్పనిసరిగా చేయమని ఎవరిని నిర్బంధించలేదని , అందువలన పాలకవర్గంయొక్క తాత్కాలికంగా పరిశ్రమను మూసివేసిన చర్యను చట్టవిరుద్ధమైనదిగా అనలేమని, ఉమ్మడిగా రెండు దరఖాస్తులను కలిపి ఒకే ఉత్తరువును ప్రకటించింది. అదేవిధంగా కార్మికులు కూడా చట్ట విరోధమైన సమ్మె చేసినారనే పరిస్థితులను సృష్టించలేదని పేర్కొంది. పైన పేర్కొన్న ఫలితాల దృష్ట్యా , యిరువురు కక్షిదారులు తమ ఫిర్యాదులలో పేర్కొన్న అభ్యర్ధనలను తిరస్కరించడం జరిగింది. కానీ పాలకవర్గము యొక్క చర్య చట్ట వ్యతిరేకమైనదని పేర్కొంటూ , వారు ప్రయోగము చేయాలన్న ప్రయత్నం చట్ట విరుద్ధము కావున అట్టి నోటీసు ఉపసంహరించుకోవాలని పేర్కొన్నది.

వారి దరఖాస్తుపై వెలువరించిన పై తీర్పు ద్వారా కార్మికులు తృప్తి చెందినారు. కానీ పై తీర్పుతో బాధ చెందిన పాలకవర్గము , అట్టి తీర్పు "చట్ట వ్యతిరేకమైనదని" నిర్ణయించడమువలన , బొంబాయి పారిశ్రామిక అప్పీలేట్ ధర్మాసనము ముందు (అప్పీలు నెం.293/1951) నివేదించింది. ఆ అప్పీలునందు అప్పీలేటు ట్రిబ్యునల్ యొక్క న్యాయమూర్తులు కార్మికులయొక్క సమ్మె చట్ట

వ్యతిరేకమైనదన్న అభిప్రాయానికి వచ్చినారు. మరియు వారు పాలక వర్గము తాత్కాలికముగా పరిశ్రమను మూసివేయలేదన్నట్లుగా ముగించినారు. అందువలన , పారిశ్రామిక న్యాయస్థానము చట్ట విరుద్ధమైన మార్పు జరిగింది , చట్ట విరుద్ధమైనదని ప్రకటిస్తూ , కొన్ని పర్యవసానమైన ఫలితాలతో సమ్మె కూడా చట్ట వ్యతిరేకమైనదని ప్రకటించింది.

అట్టి పారిశ్రామిక అప్పీలేటు ధర్మాసనముయొక్క ఆదేశాలనుండి విడుదలను కోరుతూ , ఇద్దరు కార్మికులు ఆ రికార్డులను పంపవలసినదని ఆదేశించాలనే మంజూరుచేసే ఆజ్ఞను (రిట్ ఆఫ్ సెర్షి యోరరీ) జారీ చేయవలసినదిగా రాజ్యాంగముయొక్క ఆర్టికల్ 226 మరియు 227 ప్రకారము బొంబాయి హైకోర్టులో , కోరుతూ ఒక దరఖాస్తు నివేదించినారు. దానిని విచారిస్తూ ప్రదాన న్యాయమూర్తి చాగ్లా మరియు న్యాయమూర్తి దీక్షిత్ అప్పీలేట్ ధర్మాసనముయొక్క తీర్పు సరియైనది కాదన్న అభిప్రాయానికి వచ్చి , దానిని రద్దు చేసి , పారిశ్రామిక న్యాయస్థానము యొక్క నిర్ణయాన్ని సమర్థించినారు. ఈ తీర్పు , బాంబే హైకోర్టు జారీ చేసిన ధృవపత్రంతో మాముందు అప్పీలు రూపములో నివేదించబడింది.

మాముందు నివేదించబడి ఉత్తరువు న్యాయోచితమైనదా కాదా అని తెలుసుకొనుటకు శాసనమునకు సంబంధించిన భాగములను చదువుట అవశ్యకము. బొంబాయి పారిశ్రామిక సంబంధాల చట్టము, 1946, నాడు శాసనము చేయబడింది. ఇట్టి శాసనము యజమానికి మరియు ఉద్యోగస్తుల మధ్య సంబంధాలను క్రమబద్ధీకరించుటకు, పారిశ్రామిక వివాదములు పరిష్కరించుటకు మరియు కొన్ని ప్రయోజనము చేకూర్చుటకు ఉద్దేశింపబడింది. బొంబాయి వర్తక వివాదాల పరిష్కార చట్టము, 1934 మరియు బొంబాయి పారిశ్రామిక వివాదాల చట్టము , 1938 , ఈ చట్టాలు , దీని ద్వారా రద్దు చేయబడ్డాయి. సెక్షన్ 3(8) “మార్పు” న పారిశ్రామిక విషయమైన మార్పుగా నిర్వచిస్తున్నది మరియు సబ్ సెక్షన్ (15) “చట్టవిరుద్ధమైన మార్పును” , సెక్షన్ 46 , సబ్ సెక్షన్ (4) & (5) లో నిర్వచించినట్లు చట్టవిధమైన మార్పును ఈ క్రింది విధంగా , సూచించిన పదాలపరంగా నిర్వచిస్తుంది.

“1) .......................

2) .......................

3) .......................

4) సబ్ సెక్షన్ (1) ; (2) మరియు (3) నియమాలను ఉల్లంఘిస్తూ చేసిన ఏ మార్పు అయిన అది చట్టవ్యతిరేకమే.

5) ఏ పరిష్కారముగాని , తీర్పునందుగాని [నమోదు చేయబడిన ఒప్పందము , కట్టుదిట్టమైన ఆదేశము లేదా వేతన నిర్ధారణ మండలి] ; [కార్మిక న్యాయస్థానము , పారిశ్రామిక విషయాలను ప్రభావితము చేసే కార్మిక న్యాయస్థానము] పొందుపరచిన నియమాలను అమలుపరచుటలో విఫలమయితే అది చట్ట వ్యతిరేకమైన మార్పుగా పరిగణించబడుతుంది.

సెక్షన్ 42 ఏదైతో "మార్పు" ను గురించి వివరిస్తుందో , యిచ్చట మన అవసరానికి సహేతుకమయినందు ఉదహరించుదాము:-

"(1) ఏ యజమాని అయినా షెడ్యూలు II లో నిర్దిష్టపరచబడిన పారిశ్రామిక విషయాలను గూర్చి, ఏదైనా మార్పు తేవలెనని సంకల్పించినట్లయితే , అట్టి సంకల్పాన్ని నిర్ణయించబడిన నోటీసు నమూనాలో ఉద్యోగుల ప్రతినిధులకు అందచేయాలి. యజమాని , ఆ నోటీసుయొక్క ప్రతులను ఆస్థానిక సంబంధిత పరిశ్రమ యొక్క ముఖ్య పరిష్కర్త ; రిజిస్ట్రారు, కార్మిక అధికారి మరియు తదితర సంబంధీకులందరికి పంపాలి. ఆ నోటీసు యొక్క ఒక ప్రతిని , ఈ నోటీసు ద్వారా ప్రభావితము చేయబడే కార్మికులందరూ యిచ్చట ప్రభావితము చేయబడుతున్నారో , ఆ ఆవరణయందు ఒక బహిరంగ ప్రదేశములో మరియు , ఏదేని ఒక ప్రత్యేకమైన దావాయందు ప్రధాన మధ్యవర్తి ద్వారా సూచించిన ప్రదేశమునందు కూడా అతికించాలి.

................................................................"

"పారిశ్రామిక విషయము" అన్న పదము సెక్షన్ 3(18) నందు ఈ క్రింది పదములతో నిర్వచించబడింది:

"పారిశ్రామిక విషయం" అన్న పదము ఉద్యోగుల యొక్క ఉద్యోగము , పని వేతనాలు , పని గంటలు, సౌకర్యాలు, హక్కులు అన్న పదాలు కానీ, లేక యజమానులు, పద్ధతులు, షరతులు, ఉద్యోగ సంబంధిత షరతులు అన్న పదాలకు తనలో కలిగి ఉంటుంది.

a) యజమాని మరియు ఉద్యోగుల బంధాలకు సంబంధించిన అన్ని విషయాలు లేక ఏదేని ఒక వ్యక్తిని ఉద్యోగములోకి తీసుకోలేకపోవడము లేదా అతనిని ఉద్యోగమునుండి బర్తరఫ్ చేయుట గురించి.

b) యజమాని మరియు ఉద్యోగస్తులకు సంబంధించిన విధులను మరియు వారి యొక్క బాధ్యతలలో వర్గీకరణము చేయుట.

c) ఏదేని ఒక హక్కు గాని క్లెయిముకుగాని సంబంధించిన విషయము లేక ఒక నమోదు చేయబడిన ఒప్పందానికిగాని , ఒక నివేదనకుగాని , పరిష్కారానికిగాని తీర్పుకుగాని అని విషయాలు ఈ చట్టానికి సంబంధించినవి.

d) ఒక వ్యక్తి యొక్క పారిశ్రామిక విషయము, ఏది న్యాయమైన మరియు హక్కులు, అతని ఆసక్తికి, తక్షణమే సంబంధించినంతవరకు మరియు సమాజ మొత్తానికి సంబంధించి కూడా.

షెడ్యూల్ II, పేరా 4 పునర్వ్యవస్థీకరణ లేదా పని పద్ధతి యొక్క సమర్ధతను గూర్చి ప్రస్తావిస్తుంది. కాబట్టి అలాంటి పునర్వ్యవస్థీకరణను ప్రవేశపెట్టినప్పుడు , అట్టి ఆలోచనను ఉద్యోగుల యొక్క ప్రతినిధులకు నిర్ధారించిన నమూనా నోటీసు ద్వారా తెలియచేయుట యజమాని యొక్క బాధ్యత. ఇచట మనము సెక్షన్ 3(35- A) నందు "నిలుపుదలను" గూర్చి నిర్వచించిన పదాలను గూర్చి, ఈ క్రింది పదములలో ప్రస్తావించవచ్చు:-

నిలుపుదల అనగా పూర్తిగా గాని పాక్షికంగా గాని ఒక పరిశ్రమయందలి ఉద్యోగులు పనినుండి విరమించుకొనుట; దానితోపాటుగా చేసిన ఆలోచన ప్రకారము పనియొక్క నిరాకరణ లేక మూకుమ్మడిగా పని చేయాలన్న లేదా పనికి అంగీకరించిన ; అది విరమణ లేక నిరాకరణ కాని దాని ఫలితము పారిశ్రామిక వివాదము కాకుండా ఉండును.

"సమ్మె" అన్న పదాన్ని సబ్ సెక్షన్ 36 ఈ క్రింది విధంగా నిర్వచిస్తుంది:-

ఒక పరిశ్రమ యందలి ఉద్యోగస్తులు , ముందు ఆలోచించిన విధంగా పూర్తిగా గాని , పాక్షికంగా గాని పని నుండి విరమించుట , అందుకు అందరు కలిసి పనికి నిరాకరించుట లేక పని అంగీకరించుట, మరియు అది ఒక పారిశ్రామిక వివాదముయొక్క ఫలితాన్ని "సమ్మె" అంటారు.

శాసనము యొక్క XIV అధ్యాయము "చట్ట వ్యతిరేకమైన సమ్మె" మరియు "తాత్కాలిక పని నిలుపుదలను" గురించి తెలుపుతుంది. సెక్షన్ 97 చట్ట వ్యతిరేక సమ్మెను గురించి వ్యవహరిస్తూ; సెక్షన్ 98 "చట్ట వ్యతిరేక తాత్కాలిక పని నిలుపుదల" ను గూర్చి తెలుపుతుంది. సెక్షన్ 97(1)( c)

ప్రకారము యజమాని స్థాయీ ఆదేశాలను అమలు పరుచలేదని , చట్ట వ్యతిరేక మార్పు చేశాడన్న "ఒక్క విషయాన్ని" మాత్రమే" ప్రస్తావిస్తూ , సమ్మె ఆరంభించి కొనసాగించినట్లయితే , అది చట్ట వ్యతిరేకమైన సమ్మెగా పరిగణిస్తారు.

సమ్మె చట్టబద్ధమైనదా , లేదా అన్న ప్రశ్న పరిశీలించుటకై , గౌరవనీయ న్యాయమూర్తులు , కార్మికులకు, పని నిలుపుదల చేయుటకై ఉమ్మడి చట్టము హక్కు కల్పిస్తుందని ; ఒక చట్టబద్ధమైన నిషేధం కారణంగా మాత్రమే అవి కార్మికులయొక్క హక్కుల సంబంధాల రీత్యా చట్ట విరుద్ధంగా పరిగణింపపడదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత వివాదమునందు , యజమాని ఎట్టి చట్టవిరుద్ధమైన మార్పు చేయనందువల్ల , అప్పీలేటు న్యాయస్థానము యొక్క పరిశీలన , మార్పు న్యాయబద్ధమైనదన్న తీర్పును వెలువరించినందువల్ల "సమ్మె" సరియైనదా అన్న ప్రశ్న సెక్షన్ 97 యొక్క పరిధిలోనికి రాదు అని హైకోర్టు అభిప్రాయపడింది.

గౌరవనీయ అప్పీలెంటు తరపున న్యాయవాది , సెక్షన్ 97(1)(c) ను బొంబాయి పారిశ్రామిక సంబంధాల చట్టము, 1946 యొక్క అర్ధమును గురించి , మరియు దానిని వాక్య నిర్మాణము గురించి రెండు వాదనలను మాముందు నివేదించినారు. మొదటిది ఏమంటే ఉద్యోగి సమ్మె చేయడానికి ఏదైనా ఉమ్మడి న్యాయ చట్టం హక్కు కల్పిస్తుందా? అన్న హైకోర్టు నిర్ణయం తప్పు అనియు; హైకోర్టు ఆ హక్కు కొరకు సెక్షన్ 97 చక్కని రహదారి ఏర్పరిచిందని సమ్మె అనునది యజమాని ఏదేని స్థాయి ఆదేశములయొక్క నియమాలను అమలుపరుచలేదని కానీ ; ఏదేని చట్ట వ్యతిరేక చర్య చేసినాడని కానీ; యజమాని చట్ట వ్యతిరేక చర్య వ్యతిరేక చర్య మాత్రమే చేసినాడని మాత్రమే సమ్మె ప్రారంభించి , కొనసాగించుట, చట్ట వ్యతిరేకమైనదైతే అది బలవంతంగా ప్రారంబించబడి కొనసాగించినప్పుడు అది సెక్షన్ 97(1)( c) ప్రకారము న్యాయమైనదిగా పరిగణించాలి. న్యాయవాదియొక్క వాదన ఏమంటే , ఒక మార్క్స్ చట్ట వ్యతిరేకము కానప్పుడు చేసిన సమ్మె మరియు దానిని కొనసాగించుట తప్పు అని ఖండించుటను క్లాజ్ ( c) సూచిస్తుందని నివేదించినాడు. ఆయన రెండవ నివేదన ఏమంటే క్లాజ్ ( c) యొక్క ప్రభావము మరియు పరిధి గురించి. "ఈ క్లాజులో "మాత్రమే" అన్న పదాన్ని "వివరణ" తో కలిసి చదవాలని , అందువల్ల యజమాని ఆ కారణంగా మాత్రమే , చట్ట వ్యతిరేక చర్య చేసినట్లయితే , అప్పుడు చేసిన సమ్మె చట్ట వ్యతిరేకమైనదే. నిజానికి , పరీక్ష ఏమంటే , అది చట్ట సమ్మతమా లేక చట్ట వ్యతిరేకమా; కానీ ఉద్యోగులు సమ్మె చేయుటకు గల కారణము ఏమి ; కానీ యజమాని చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసినాడు అన్న ఒకే కారణంగా మాత్రమే కార్మికుల సమ్మె ప్రారంభించి

కొనసాగించినట్లయితే, అది ఈ క్లాజు ప్రకారము ఖచ్చితంగా "చట్ట వ్యతిరేకమైనదని" అర్థాన్ని సూచిస్తుంది.

మాయొక్క అభిప్రాయమునందు , ఈ దావాయందు అప్పీలెంటు మొదటి వాదన సరియైనదా , కాదా అన్నది నిర్ణయించాల్సిన అవసరము లేదు , ఎందుకంటే 97(1)( c) యొక్క వాక్య నిర్మాణము సరియైనది మరియు అదియే అమలు జరగాలి. ఈ దావాయందు కార్మికులు , తమంతతాముగా , యజమాని యొక్క చర్యలు చట్ట వ్యతిరేకమైనవిగా పేర్కొంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించినారు. ప్రతివాది అయిన పరిశ్రమ బొంబాయి పారిశ్రామిక సంబంధాల చట్టము యొక్క నియమాలను అతిక్రమించి, మిల్లును తాత్కాలికంగా మూసివేసినారని , కావున అట్టి ప్రతివాది యొక్క చర్య చట్ట వ్యతిరేకమైనదిగా ప్రకటించి, దాని ఉపసంహరించుటకై ఆదేశాలను జారీ చేయమన్నది వారి యొక్క మనవి. కనుక అప్పీలుదారు చేసిన 'మార్పు' లేదా "ప్రయోగము" అనేది చట్ట వ్యతిరేకమైనదని , మరియు "అందువల్ల మాత్రమే" తాము సమ్మె చేసినామన్నది కార్మికుల స్పష్టమైన వాదన. కాబట్టి కార్మికుల చర్య స్పష్టంగా సెక్షన్ 97(1)( c) చట్టము యొక్క నియమాల పరిధిలో మాత్రమే ఉంది. గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి , ఈ దావాయందు , ఏ అంశాన్ని పరిశీలించకుండా , సమ్మె సరియైనదా కాదా అన్న ప్రశ్నపై పూర్తి ప్రభావము చూపని సెక్షన్ 97(1)( c) యొక్క పదాల పొందికపై ఆధారపడి పై నిర్ణయానికి చేరినాడు. మా అభిప్రాయమందు , సమ్మె 'ఏ కారణంగా ' ప్రారంభించి, కొనసాగించారు అన్నది ప్రశ్న , కార్మికులకు సమ్మె ప్రారంభించుటకు ఉమ్మడి చట్టబద్ధమైన హక్కు ఉన్నదా లేదా అన్నది పరిశీలించి నిర్ణయించాల్సిన అవసరము లేదు మరియు కార్మికులు తమకు వ్యతిరేకంగా , తమకు అయిష్టమయిన మార్పుకు వ్యతిరేకంగా సమిష్టి బేరసారాల సాధనంగా సమ్మెకు ఉపక్రమించవచ్చా అన్నది హక్కు కలిగి ఉన్నారా అన్నది ప్రశ్న.

శ్రీ గోఖలే , కార్మికుల తరపున వాదించుతున్న న్యాయవాది బాంబే పారిశ్రామిక సంబంధాల చట్టము, 1946 యొక్క వేరు వేరు నిబంధనల గురించి మాముందు ప్రస్తావించారు. అట్లు వాదించుతూ, సెక్షన్ 97 లో సూచించినట్లు "సమ్మె" అట్టి నియమము నిరోధించబడనంతవరకు , కార్మికులు యజమాని కార్మికులకు హానికరమైన పద్ధతులను అనుసరిచినప్పుడు , అట్టి చర్యను వ్యతిరేకిస్తూ బేరసారాలను కొనసాగించే సాధనంగా సమ్మెను కొనసాగించే హక్కును కలిగి ఉన్నారు. శ్రీ గోఖలేగారు ప్రతిపాదించిన వాదన సరియైనదని అనుకున్నప్పుడు కూడా , యజమాని ఒక చట్ట వ్యతిరేకమైన చర్యకు పాల్పడ్డారన్న "ఒకే ఒక్క కారణం" చూపించి సమ్మెను ఆరంభించి , కొనసాగించుట సెక్షన్ 97(1) లో స్పష్టంగా సూచించిన నియమం పరిధిలోనికి వస్తుంది. కార్మిక

న్యాయస్థానము తదుపరి అట్టి మార్పును చట్టబద్ధమైనదిగా గుర్తించిందా లేదా అన్నది ప్రధానం కాదు. యజమాని ఒక చట్ట వ్యతిరేకమైన మార్పుకు తడబడినప్పుడు , అతనిని శిక్షించుటకై వేరు నియమాలు ఉన్నాయన్నది వాస్తవమైన విషయం , ఏది ఏమయినా , సమ్మె ప్రారంభించి కొనసాగించడానికి "సరియైన కారణం ఉన్నదా" లేదా అన్న విషయాన్ని పరిశీలించడమే సెక్షన్ 97(1)( c) నియమం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ ప్రకారం "సరియైన కారణం" ప్రస్తుత వాజ్యం నందు స్పష్టంగా సంపూర్ణంగా ఉంది. యజమాని ఈ చట్ట వ్యతిరేకమైన మార్పు చేసినందువల్లనే వాళ్ళ సమ్మె ఆరంభించి కొనసాగించినరాని వారంతట వారే నివేదించినారు. ఈ పరిస్థితిలయందు , సెక్షన్ 97(1)(c) నియమనిబంధనము పైన వివరించిన సందర్భముల ప్రకారము "సమ్మెను" చట్ట వ్యతిరేకమైనదని స్పష్టంగా సూచిస్తున్నది.

కాబట్టి , మా యొక్క అభిప్రాయమునందు , సెక్షన్ 97(1)( c) యొక్క సరియైన విశ్లేషణ , ఈ సమ్మె ఏదయితే సెప్టెంబరు 6 నుండి ప్రారంభించి , సెప్టెంబరు 26 , 1951 వరకు కొనసాగించబడిందో, అది స్పష్టంగా చట్ట వ్యతిరేకమైనదే.

ఈ అప్పీలు , అందువలన అనుమతిస్తూ, హైకోర్టు యొక్క జులై, 2, 1952 నాటి తీర్పును రద్దు చేస్తున్నది. ఫలితంగా , పారిశ్రామిక అప్పీలేట్ కోర్టు యొక్క సెప్టెంబరు 4 , 1952 నాటి ఉత్తరువు సరియైనది అని ప్రకటిస్తూ , ప్రశ్నార్ధకమైన సమ్మె , చట్ట వ్యతిరేకమైనదిగా నిర్ణయిస్తూ , ఫలితంగా , సాధారణ పరిస్థితులయందు అది చట్ట విరుద్ధమైదని ప్రకటించడమైనది.

ఈ దావాయందు అప్పీలెంటు , సుప్రీమ్ కోర్టుకు అప్పీలు చేయుటకై , బొంబాయి హై కోర్టును అభ్యర్థిస్తూ దీనికి సంబంధించిన ఖర్చులను ప్రతివాదులకు ఒకే దఫా చెల్లించుటకు అంగీకరించినారు. ఈ ఒప్పందాన్ని అప్పీలెంటు యొక్క న్యాయవాది తనంతట తానుగా మా దృష్టికి తెచ్చినారు. ఇట్టి పరిస్థితులలో, సరియైన ధృవీకరణ పత్రాన్ని జారీ చేయునప్పుడు , ఆర్టికల్ 133( I)(c) ప్రకారము , ఖర్చులగురించి ఏదైనా నిర్ణయాన్ని ప్రకటించే హక్కు బొంబాయి హైకోర్టుకు ఉన్నదా లేదా అన్న విషయాన్ని నిర్ణయించాల్సిన అవసరము మాకు లేదు ; మరియు ఈ అప్పీలులో అయిన ఖర్చులను అప్పీలెంటు, ప్రతివాదికి తప్పక ఒకే దఫాలో చెల్లించాలని సూచిస్తూ , అప్పీలెంటును తన ఖర్చులను తానే భరించవలసినదిగా నిర్ణయించడమైనది.

అప్పీలు ఆమోదించబడింది.